## పేదల జోలికి వస్తే ఊరుకోం..



అడ్డగుట్ట, ఫిబ్రవరి 19 : పేద ప్రజల పొట్టగొడితే ఊరుకునే పరిస్థితి లేదని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత స్పష్టం చేశారు. మంగళవారం కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో ఖాళీ చేయించిన మెట్టుగూడ ఆలుగడ్డబావి వద్ద ఉన్న మార్కెట్ స్థలాలను సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తిరిగి వారికి బుధవారం ఉపయోగించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రతిరోజు పని చేసుకుంటే కానీ పూటగడవని పేద ప్రజల జోలికి కాంగ్రెస్ నాయకులు వచ్చి చిరు వ్యాపారాలకు అడ్డుపడడం సమంజసం కాదని అన్నారు. మార్కెట్ స్థలాల్లో వ్యాపారాలను ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల పక్షాన మొదటి నుంచి తాము నిలబడుతున్నామని, ఇకపైన కూడా వారి వెంట ఉంటామని కార్పొరేటర్ స్పష్టం చేశారు. అందులో భాగంగా ఎమ్మెల్యే పద్మారావు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి సంబంధిత అధికారులకు మార్కెట్ స్థలాలు విషయమై ఆదేశాలను ఇప్పించడం జరిగిందన్నారు. సదర్ మార్కెట్ స్థలాన్ని కార్మికులతో శుభ్రం చేయించారు.

## ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శన

రవీంద్రభారతి, ఫిబ్రవరి 19 : శ్రీ వెంకటేశ్వర కూచిపూడి నృత్య కళాక్షేత్రం (ఎస్‌వీకేఎన్‌కేకే)22వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో 50 శిష్యబృందంచే నిర్వహించారు. ముఖ్యవక్తలుగా సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, పి.ఎల్. కృష్ణ , నాట్యకీర్తి చైర్‌పర్సన్, ప్రముఖ నాట్యగురువు కే మానస(రమాదేవి)ట్రెజరర్ లయన్ మాధవచారి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, పాతనగరం కాటెస్టెడ్ ఎమ్మెల్యే వెంకటేశ్, మీనాక్షి శ్రీనివాస్, జీయర్ స్వామి ఆస్థాన నాట్యాచార్యులు ఘంటసాల పవన్‌కుమార్, మూర్తి విచ్చేశారు. నాట్యగురువు, నాట్యకీర్తి కే.మానస (రమాదేవి) నాట్యకళాకారిణులుగా తీర్చిదిద్దారని కొనియాడారు.

# సాయన్న సేవలు చిరస్మరణీయం

### వర్ధంతిలో పలువురు నేతలు



కంటోన్మెంట్, నాలుగోవార్డులోని సర్వసుఖి కాలనీ చౌరస్తాలో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీ గణేశ్, బీఆర్ఎస్ నాయకులు సంతోశ్

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 19: దివంగత, మాజీ ఎమ్మెల్యే జి.సాయన్న 2వ వర్ధంతిని కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బస్తీ, కాలనీల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బస్తీ,కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా వర్ధంతిలో పాల్గొని ఆయన విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుర్పించి.. సాయన్న సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

- కంటోన్మెంట్ 4వ వార్డులో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పనస సంతోష్ ఆధ్వర్యంలో సాయన్న వర్ధంతిని సర్వసుఖి కాలనీ చౌరస్తాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేశ్ హాజరై సాయన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యుగేంధర్, చంద్ర, శ్యామ్‌కుమార్, మల్లేశ్, సాయి, ఇస్మాయిల్, వెంకట్, విజయ లక్ష్మి, మనీషా, రాజేందర్, రాములు పాల్గొన్నారు.
- పికెట్ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆనంద్ ఆధ్వర్యంలో సాయన్న వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శత్రు, శ్రీహరి, శ్రీనివాస్, కిరణ్ కుమార్, రాకేశ్, భాస్కర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.
- బొల్లారం : కంటోన్మెంట్ రెండో వార్డు సిల్వర్ కాంపౌండ్‌లో సాయన్న రెండో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీధర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కంటోన్మెంట్ కు సాయన్న చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌ముదిరాజ్, బోయిన్‌పల్లి మార్కె ట్ యార్డు మాజీ డైరెక్టర్లు దేవులపల్లి శ్రీనివా స్, శర్విన్, శ్యామ్ రెడ్డి, కార్యకర్తలు వాహబ్, ఫసిద్దీన్, నరసింహస్వామి, ప్రవీణ్, పొన్నాల బాబు, సురేశ్, గణేశ్ ధనరాజు, సత్యనారాయణ, నరసింహ, అశోక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు
- కంటోన్మెంట్‌కు దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న విశేష సేవలు అందించార ని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కు ల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ ఏడో వార్డు లాల్‌బజార్‌లోని బోర్డు మాజీ సభ్యులు ప్యారసాని భాగ్య శ్రీ శ్యాం కుమార్ కార్యాలయం లో సాయన్న వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సభ్యులు శ్యామ్ కుమార్ లోకనాథ్, నళిని, అనితా ప్రభాకర్‌తో కలిసి ఆయన.. సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రుక్మయ్య, ఉమేశ్, గోపి అనురాధ, యశ్వంత్, వేణుగోపాల్, కురుమయ్య, సునీత, నందగోపాల్, శ్రీనివాస్ రాబర్ట్, రాజన్ పాల్గొన్నారు



సిల్వర్ కాంపౌండ్ డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయం వద్ద సాయన్న విగ్రహానికి నివాళులర్పించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు



పికెట్ చౌరస్తాలో సాయన్న చిత్రపటానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకుడు ఏఎల్ ఆనంద్, తదితరులు



కంటోన్మెంట్ 7వ వార్డు లాల్‌బజార్‌లో జక్కుల మహేశ్వర్‌రెడ్డి...



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను బుధవారం కలిసి జ్ఞాపికను అందజేస్తున్న మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత – అడ్డగుట్ట, ఫిబ్రవరి 19

## ఎమ్మెల్యే కృష్ణారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పుట్టిన రోజు వేడుకలను బుధవారం బేగంపేట్ డివిజన్, మయూరి మార్గ్‌లో ఉన్న దేవనార్ అంధుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి కేక్ కట్ చేసి.. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బేగంపేట డివిజన్ అధ్యక్షుడు సురేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేశ్, మాజీ అధ్యక్షుడు రాజయ్య , సీనియర్ నాయకులు నాగు రఘునాథ్, కృష్ణ , బంగారి శ్రీను, బాలరాజు, పేపర్ శ్రీను, బీరస్వామి, శశి కుమార్, సత్యనారాయణ, బాబా జాంగీర్ బాబా , సాయి గౌడ్, డివిజన్ సీనియర్ కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు. – బేగంపేట్, ఫిబ్రవరి 19

## తప్పులు సరిదిద్ది మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలి



చిక్కడపల్లి నగర గ్రంథాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఏపీ రాష్ట్ర నిరుద్యోగులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్ నోటిఫికేషన్‌లో రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్ది మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దాకే మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని ఏపీ రాష్ట్ర గ్రూప్స్ అభ్యర్థులు చిక్కడపల్లి నగర గ్రంథాలయం వద్ద బుధవారం నిరసన వ్య క్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ పోటీ పరీక్షల అభ్యర్థులు సురేశ్, అంజన్, శాంతి లత, విజయదుర్గ, షేక్ హసీనాలు మాట్లాడు తూ.. ఏపీపీఎస్సీని సరిదిద్దకుండా గ్రూప్–2 మెయిన్స్ పరీక్షలు ఈ నెల 23న నిర్వహించడానికి సిద్ధం కావడం సరికాదన్నారు. గ్రూప్స్ మెయిన్స్ పరీక్ష కోసం సుమారు 92,250 మంది అభ్యర్థులు పరీక్ష రాయడానికి సంది గ్ధ స్థితిలో ఉన్నారని తెలిపారు. గత రెండు వారాల నుంచి మానసిక బాధకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోస్ట ర్ విధానాన్ని సరిచేసి నిరుద్యోగులకు అన్యా యం జరగకుండా గ్రూప్–2 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు



అంబర్‌నగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కంది శైలజ

ఉస్మానియా యూనివర్సిటీ: నివాస ప్రాంతాల నుంచి చెత్తను క్రమం తప్పకుండా తరలించాలని బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ అధికారులకు సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై డివిజన్లోని ఏకశిలా మెడికల్ హాల్ ప్రాంతంలో కార్పొరేటర్ బుధవారం పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఈఈ వెంకటేశ్, రాంకీ టీం దశరథ్, శానిటేషన్ సూపర్‌వైజర్ యాదగిరి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సుందరయ్యపార్కు అభివృద్ధికి కృషి



చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 : బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్యపార్కును దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ సహకారంతో గత రెండు నెలల కాలంలోనే పార్కులో స్ట్రీట్ లైట్ల మరమ్మత్తులు, టాయిలెట్ల మరమ్మత్తులు, వాకింగ్ ట్రాక్, దోమల నివారణ , తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. బుధవారం సుందరయ్యపార్కులో వాకర్స్ క్లబ్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఆరోగ్య శిబిరాలను నిర్వహించడంతోపాటు యోగా, తదితర కా ర్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎం. దశరథ్, ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు వి. నాగభూషణం, వెంకటకృష్ణారావు, ఎ. కిషన్ రావు, డాక్టర్ సునీల్, తదితరులు పాల్గొన్నారు.



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

బేగంపేట్, ఫిబ్రవరి 19: భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు, వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఛత్రపతి శివాజీ 395వ జయంతిని పురస్కరించుకొని బుధవారం సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని శివాజీ విగ్రహాలు, చిత్రపటాలకు నివాళుల ర్పించారు.

- బన్సీలాల్‌పేట డివిజన్, న్యూ బోయగూడలోగల కేటీఆర్ పార్క్ వద్ద , రాంగోపాల్‌పేట డివిజన్‌లోని జనరల్ బజార్‌లో, సనత్‌నగర్ డివిజన్, జెక్ కాలనీలో, అమీర్ పేట డివిజన్‌లో నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే తల సాని శ్రీనివాస్ యాదవ్ హాజరై శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- ముషీరాబాద్ : అడిక్‌మెట్ డివిజన్, రాంనగర్ ఈ– సేవా వద్ద ఛత్రపతి శివాజీ మ హారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాగులు యాదవ్, వెంకట్‌రామ్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహా, సయ్యద్ అస్లాం, గురుదీప్, ధర్మేందర్, సత్యనారాయణ, ప్రశాంత్, టక్కర్ తదితరులు పాల్గొన్నారు.
- బొల్లారం : మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం న్యూ బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు మద్ది భాస్కర్ రెడ్డి, ప్రకాశ్ యాదవ్, మల్లేశ్ యాదవ్, దాదా రావు, ముత్యాలు, జీతూ, సాయిబాబా యాదవ్, కారం సింగ్, వరప్రసాద్, దామోదర్, విజయ్ పాల్గొన్నారు.
- సికింద్రాబాద్ : ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను సికింద్రాబాద్‌లో ఘనంగా జరుపుకున్నారు. వారాసిగూడ శివాజీ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ హేమ, మధురానగర్ కాలనీలో లష్కర్ జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి సాధం బాలరాజ్ యాదవ్, నాయకులు మేకల సారంగపాని, డాక్టర్ సంజీవ రెడ్డి పాల్గొన్నారు.
- కవాడిగూడ : కవాడిగూడ డివిజన్, దోమలగూడ బండానగర్‌లో చిత్రకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ జయంతి వేడుకల్లో కార్పొరేటర్ రచనశ్రీ, మాజీ కార్పొరేటర్ రవీందర్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ్‌లు పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అడిక్‌మెట్ డివిజన్, రాంనగర్ ఈ– సేవా వద్ద ఛత్రపతి శివాజీ చిత్ర పటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్ , తదితరులు

## ప్రపంచ వ్యాపార సదస్సుకు లక్ష్మీకాంతం



అమీర్‌పేట, ఫిబ్రవరి 19 : మారిషెస్ సమీపంలోని లా–రీ యూనియన్ ( ఫ్రెంచ్ ద్వీపం) లో మార్చి 26 నుంచి మూడు రోజుల పాటు జరిగే ప్రపంచ వ్యాపార సదస్సుకు, యూరప్ ఇండి యా సెంటర్‌కి అంతర్జాతీయ వాణిజ్యం, వ్యాపార కూటమిలో ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న డాక్టర్ లక్ష్మీకాంతంకు ఆహ్వానం అందింది. మూడు రోజుల పాటు కొనసాగే ఈ సదస్సులో భాగంగా లా–రీయూనియన్ లో నెలకొన్న ముఖ్యమైన వ్యాపార సంస్థలు, పారిశ్రామిక మండలాల సందర్శనతో పాటు అంతర్జాతీయ వాణిజ్యం, వ్యాపారం, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలతో పాటు ఆరోగ్యం, స్థిరాస్తి, నిర్మాణం వంటి రంగాలపై జరిగే చర్చల్లో డాక్టర్ లక్ష్మీకాంతం పాల్గొంటారు.

## అమ్మవారికి పూజలు

బొల్లారం, ఫిబ్రవరి 19: కంటోన్మెంట్ ఏడో వార్డు లాల్ బజార్ పరిధిలోని చిన్న కమేలా బస్తీలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కల్లు గుడాల్ నైవేద్య పూజా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమానికి రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్ , స్థానిక నాయకులు వేణుగోపాల్ , సురేందర్, తదితరులు పాల్గొన్నారు

## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 19 : అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. ఫిలింనగర్ పోలీసుల కథనం ప్రకారం... ఫిలిమ్‌నగర్‌లోని ద్వారకానగర్‌లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఓ వ్యక్తి చేతిలో సంచితో తారసపడ్డాడు. అతడిని ఆరా తీసేందుకు యత్నించగా, సరైన సమాధానం చెప్పలేదు. అతడి వెంట ఉన్న సంచిని పరిశీలించగా, అందులో అక్రమంగా పలు మద్యం బాటిళ్లు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే వాటిని సీజ్ చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నా రు. నిందితుడు షేక్‌పేట్ హకీంపేటకు చెందిన బానావత్ హన్మంతు (20), ఆటో డ్రైవర్ పనిచేస్తున్నట్లు గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు..

### పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్




గోదాముల ప్రారంభం అనంతరం మాట్లాడుతున్న పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 : పౌరసరఫరాల శాఖ ప్రతిష్టను పెంచే దిశగా కృషి చేస్తున్నామని.. అందులో భాగంగా నాణ్యమైన బియ్యం, ఇతర సరుకులను పంపిణీ చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. బాగ్‌లింగంపల్లి అచ్చయ్య నగర్‌లోని పౌరసరఫరాల శాఖ సర్కిల్– 4,6 గోదాముల పునర్నిర్మాణం అనంతరం బుధవారం ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేసే భాగ్యం అందరికీ దొరకదని, మనందరికీ ఈ శాఖ ద్వారా లభించిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 90 శాతం మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ శాఖ ద్వారా సేవలందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగా గత పది సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న అధికారుల ప్రమోషన్లు , ఇతర సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. అన్నదాతలకు 24 గంటల్లోపు వారి అకౌంట్లో డబ్బులు జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు . పౌరసరఫరాల శాఖ చీఫ్ రీజినల్ ఆఫీసర్ ఫణింద్రారెడ్డి మాట్లాడుతూ.. కోటి రూపాయలతో ఈ గోదాములను పునర్నిర్మాణం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ ప్రియాంక ఆలా, సర్కిల్–6 ఏఎస్ఓ దీప్తి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ట్రాన్స్ జెండర్స్ వెల్ఫేర్ అకాడమీ ఏర్పాటు చేయాలి..



ట్రాన్స్ జెండర్స్ సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 : తెలంగాణ ట్రాన్స్ జెండర్స్ , హిజ్రా వెల్ఫేర్ అకాడమీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం బుధవారం శ్రీనివాస్ అధ్యక్షతన ట్రాన్స్ జెండర్స్ సమావేశం జరిగింది .ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రపంచంలో అత్యంత వివక్షకు గురైె వర్గం ట్రాన్స్ జెండర్స్‌కు బడ్జెట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపించి.. ఒక్క పైసా కేటాయించలేదని మండిపడ్డారు. వెంటనే తెలంగాణలో ప్రత్యేకంగా ట్రాన్స్ జెండర్స్ హిజ్రా వెల్ఫేర్ అకాడమీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు 32 మందికి మాత్రమే ట్రాఫిక్ కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశారని, అర్హత కలిగిన వారందరికీ అవకాశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్స్ ప్రియ, నగ్మా ఆరతి, పప్పీ సురేఖ, తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కులగణన చేయకుండా వర్గీకరణ చేయడం చట్ట విరుద్ధం


### మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ మందాల భాస్కర్



విలేకరుల సమావేశం అనంతరం నినదిస్తున్న మాల సంఘాల నాయకులు

ఉస్మానియా యూని వర్సిటీ: ఎస్సీ కులగణన చేయకుండా రిజర్వేషన్ల వర్గీకరణ చేయడం చట్ట విరుద్ధమని మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ మందాల భాస్కర్ అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నూతన కులగణన ప్రకారం రిజర్వేషన్లు వర్గీకరించాలని, రాష్ట్ర ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ల వర్గీకరణ చేపట్టిందని చెప్పారు. అయితే..ఈ వర్గీకరణ చెల్లబోదని స్పష్టం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య కమిషన్ కాలపరిమితిని పొడిగించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బీసీ కులగణన మీద ఉన్న శ్రద్ధ, ఆసక్తి ..ఎస్సీ కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎందుకు లేదని ప్రశ్నించారు. ఎస్సీ కులగణన చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేని పక్షంలో ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. ప్రస్తుతం జరిగిన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ వల్ల చేసిన పోస్టర్ పాయింట్ విధానంతో మాలలు, మాల అనుబంధ కులాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం పునఃసమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. మాదిగల జనాభా ప్రకారం తమ రిజర్వేషన్లు మరో రెండు శాతం పెరుగుతాయని మందకృష్ణ మాదిగ పదేపదే చెబుతున్నారని, 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ల వర్గీకరణ చేస్తే అది సర్వోన్నత న్యాయ స్థానం ఆదేశాలకు విరుద్ధమని ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు. మందకృష్ణ మాదిగకు నిజంగా సామాజిక న్యాయం, సామాజిక స్పృహ ఉంటే తక్షణమే ఎస్సీ కులగణన చేయాలని తన గురువైన నరేంద్ర మోడీని డిమాండ్ చేయాలని సూచించారు. తెలంగాణలో ఉన్న బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు ఎస్సీ వర్గీకరణ పై ఎందుకు మౌనంగా ఉన్నారని, ఆ మౌనం వెనుక ఉన్న రహస్యం ఏమిటో తేటతెల్లం చేయాలని కోరారు. ఎస్సీ కులగణన చేయాలని కేంద్రంపై మందకృష్ణ ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదో చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు, తెలంగాణ మాల్ స్టూడెంట్ జేఏసీ నాయకుడు రాహుల్, విద్యార్థి నేతలు కొప్పుల అర్జున్, దాసరి రవి, ప్రవీణ్, కాంబ్లే ప్రవీణ్, లింగమూర్తి, నారాయణ, నవీన్, నరేశ్, వెంకటేశ్, గంగారాం, కిరణ్, రంజిత్, శేఖర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వలస బాధితుల కోసం 'డాన్ బాస్కో ఫర్ మైగ్రేంట్స్'



అమీర్‌పేట, ఫిబ్రవరి 19 : దేశ నలు మూలల నుంచి ఉపాధి, ఇతర అవసరాల నిమిత్తం నగరానికి వస్తున్న వలసదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 'డాన్ బాస్కో ఫర్ మైగ్రేంట్స్' పేరుతో కొత్త హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించామని సంస్థ కోఆర్డినేటర్ ఐవన్ వాజ్ తెలిపారు. ఎర్రగడ్డ రైతు బజార్ ఎదురుగా సనత్‌నగర్ సెయింట్ థెరిస్సా చర్చి డాన్ బాస్కో, దిశ కార్యాలయాల ఆవరణలో డాన్ బాస్కో ఫర్ మైగ్రేంట్స్ ఉచిత హెల్ప్‌డెస్క్‌ను సంస్థ జాతీయ కోఆర్డినేటర్ రేవ, పాదర్ ఫ్రాన్సిస్ బాస్కో ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో నివాసముంటూ సమస్యల బారిన పడి కొట్టుమిట్టాడుతున్న వలసవాదులకు తమ హెల్ప్ డెస్క్ ఉచితంగా సేవలు అందిస్తుందని, ఇటువంటి ఆధారం లేకుండా రోడ్లపై జీవితాలను కొనసాగిస్తున్న వలసదారులకు గౌరవప్రదమైన షెల్టర్, ఉపాధిని అందించే దిశగా తమ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. సహాయం కోసం డాన్ బాస్కో ఫర్ మైగ్రేంట్స్ ఉచిత టోల్ నెంబర్ 9642372372 లో సంప్రదించవచ్చని ఐవన్ వాజ్ తెలిపారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కాచిగూడ ఫిబ్రవరి 19: పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట్ ఎమ్మెల్యే గాలేరు వెంకటేశ్ అన్నారు. అంబర్‌పేట్ నియోజకవర్గంలోని 47 పేద కుటుంబాలకు 1,00,116 చొప్పున 47,05,452 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్, హిమాయత్ నగర్ తహసీల్దార్ సంధ్యారాణి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..మాజీ సీఎం కేసీఆర్ పాలనపై యావత్ ప్రజానీకం నీరాజనం పలుకుతున్నారని అన్నారు. కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని వెల్లడించారు. పేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఉచితంగా అందజేశారని పేర్కొన్నారు. రమేశ్ యాదవ్, హిమాయత్ నగర్ ఆర్ఐ మధు, తదితరులు పాల్గొన్నారు.